కథానిక :

దాంపత్యం

శ్రీ జె. వి. సుబ్రహ్మణ్యం

భర్త ఎంత గౌరవ ప్రతిష్ఠలతో జీవించే వ్యక్తైనా కానీయండి; ఎంత సంపదయినా ఉండనీయండి; తాను ఎంత విద్యావంతురాలైనా కానీయండి; భర్తను మనసిచ్చి మాటాడుతూ ప్రేమతో లాలించకపోతే స్త్రీకి సంతోషమనేది కలకాలానికీ కానరాదు. ఆనందానికి అభావం; సంసార జీవనంలోని సహజత్వానికి అభావ తప్పదు. అలా కాకుండా ఐశ్వర్యాలు లేకున్నా భర్త వ్యక్తిత్వం యశోవంతం కాకున్నా, అత్తమామల ఆరళ్ళు ఉన్నా, తోడికోడళ్ళ తగవులున్నా, ఆడుబిడ్డల అదలింపులున్నా, భర్త యొక్క హృదయం ఉంటే వాళ్ళ సంసారంలో రసికత నవ్యత శోభ విలాసమూ ఉంటాయి. రెంటికీ వ్యతిరేకంగా - అత్తమామల రాపిడి ఉండీ; ఆడుబిడ్డల ఆజ్జడి ఉండీ, కలిగిన సంసారం కాకుండాపోయి మగడి మనస్సుకూడా తనకి దూర దూరంగా ఉంటే ఇక ఆమె జీవితమెలా ఉంటుంది ? దుర్భరమైన జీవితం; నికృష్టమైన బడేజీవితం, శోభ వికాసమూ లేని జీవితం ప్రపంచములో ఎక్కడున్నా ఉందంటే అది ఆమెదే! లక్ష్మీదేవి పెండ్లటి జాతికి చెందినది. ఆమె భర్త రామశాస్త్రి విద్యా విహీనుడు కాదు; కీర్తి గౌరవాలు లేనివాడు కాదు; పైగా లక్ష్మీపుత్రుడు కూడా. సంసారం చూస్తామా అంటే, మాటాడేందుకుగూడ మనుషులులేని ఒంటరి సంసారం గాగ; అక్కలార్పి సంపాదింపనిదే డొక్క లాడనే దుఃఖ దారిద్ర్యపీడిత సంసారంగాదు; కడుపునిండా తిని కావలసినంతా అనుభవిస్తే అయిపోతుందని కడుపుకట్టి, వాయి కట్టి, మూటకట్టి మూలపెట్టే లోభిసంసారం కాదు. యథేచ్ఛాపారవారంగా తిని ఇంత ఇతరులకూ ఇంత పెట్టతూండే సంసారమే! కాని రామశాస్త్రిమటుకు భార్యను చూస్తే ఆనందముతో హృదయపూర్వకంగా ఆదరించడు! కాని వాళ్ళూ సంసారం చేస్తున్నారు! దాంపత్య సుఖం అనుభవిస్తున్నారు! క్రొత్త సంసారంలో ఉండాల్సిన నవ్యశోభా విలాసమూ రసికత్వం ఏమీ లేవు; అవన్నీ వాళ్ళకి మరు మరీచికలు; గగనకుసుమాలు; స్వప్నసదృశాలు!

కారణం? లక్ష్మీదేవి అందంగా లేదూ? విద్యావతి కాదా? యౌవనం లేదా? అనుకూలవతి కాదా? రామశాస్త్రి సాంప్రదాయకుడు కాదా? అతనికి భార్య నాదరించి లాలించి ఉపాసించే హృదయం లేదా? అన్నీ ఉన్నాయి. కాని వాళ్ల కనుభవమే శూన్యము. ఇవన్నీ విశేషంగా అవుపడవచ్చు; కాని సత్య దూరంకావు. అయితే మరో విశేషం! అది విశేషాల్లో కెల్లా విశేషమైన రామశాస్త్రి యొక్క విశేషమైన బుద్ధియొక్క విశేషం! విచిత్రమైన వికాసం!

దాంపత్య జీవితరసంలో ముఖ్యమవ్వాల్సిన 'హేలా భావము' సహజహేలా సౌందర్య శోభితులైన హేలలచేతనే విస్మరింపబడిన యీ నవశకంలో రామశాస్త్రి సుందర శరీరాన్ని మోహించి అవిర్భవించింది! 'ఎవరేమనుకొంటారో! అమ్మ, నాయనా నిరసిస్తారేమో? చెల్లాయి ఎగతాళిచేస్తుందేమో...' అనే పిచ్చి తలంపుల్లో పెళ్లాం వచ్చి వసంతంపై వసంతం గడచినా ఒక ఆడపిల్ల పుట్టినాకూడా ఆ ఎదురు బెదురుతోనే పెళ్లాన్ని పల్కరించటానికే వెనుదీస్తాడు! ఇంతకెందుకు, సరసమ కూచోని స్వరసపలాపాల్లో విందులారగించటం పోనీ, అలి వరుసను దంపంతో పరిహాసమాట్టం, పోనీ పెళ్లాంచేతి అన్నమైనా యింత తిని ఎరగడు! ఏవేళకూ ఆ అమ్మ రావాలి; ఆ అమ్మ పెట్టాలి; ఆ బొజ్జనిండాలి; అంతే!

భార్యాభర్తల మధ్య దాంపత్య విశేషమూ; అనురాగ విరాగాలు ఏలా ఉన్నా అత్తమామల అనురాగమూ ఆదరణా సానుభూతి వినా ఉన్నాయా? పైగా మగడే నిరాగుడైతే స్త్రీ యాతన చెప్పట మెందుకు?

తిన్నీలా అత్తమామలు నిరసన దృష్టితో చూట్టానికీ, ఆడబిడ్డలు అపహాస్యం చేయటానికీ, మగడు పట్టించుకోకుండా తిరగటానికీ కారణము తను పైనూరుపిల్ల కావటమేననుకోనేది అయిన ఇక్కడ పిల్లలకుండే లక్షణాల్లో తనకి ఏవి లేవు? వాళ్ళకంటే సౌందర్య వివేకాలు కూడా ఉన్నాయే! మరి, తన తండ్రి బీదవాడనా? పేదరైనా కూటికోసం అమ్ముకోలేదే! సలక్షణంగా వేదోక్తంగా కన్యాదానం చేశాడుగాని. తనకి పుట్టింటివారు నగలూ నాణ్యాలూ పెట్టి పంపలేదనేనా? ప్రపంచంలో అలు ందరూ ఆదరిస్తారా? బీదా బిక్కీ అనే వివక్షలేదా? అయినా తన్నే సంవత్సరం ఇంటికి తీసికెళ్ళలేదు. ఏయేడు తను తల్లిగారిచీర కట్టుకోలేదు? ఇక అల్లుణ్ణి చీనిచీనాంబరా లిచ్చి ఆదరించలేదనా! ఉన్నంతలో లోపంచేయలేదు. వాళ్ళు పన్తున్నా అల్లుడు వచ్చాడంటే పంచభక్ష్య పరమాన్నాలతో అల్లైంగుడుపుతున్నారే! ఎందుకు వీళ్ళు తన్నీలా అనాదరించటం? అగౌరవించటం? అవమానించుటలో ..... తన భర్త విషయం తనకు తెలును ప్రెంక్కోవాడికి వరమీయలేక, పూజారి చేతికీలుబొమ్మైన రాతివిగ్రహం లాంటి వాడని. అయినా తల్లినీ తండ్రినీ దండించమన్నదా? ఇంతకూ తనుకోరింది అరమర లేకుండా, భేదం లేకుండా మనసిచ్చి మాటాడమనేకదా! నగలూ నాణ్యాలూ తెమ్మన్నదా? పట్టువసనాలు కట్టబెట్టమన్నదా? ఏమీ లేదే! ఎందుకీ మూకీభావం? రెండేళ్లునిండినా యింకా పాతకాలపు గర్భాదానపు పెళ్లికూతుర్లా ఎందుకీ సిగ్గు? ప్రపంచంలో భార్యాభర్తలు మాటాడుకోరు? మాటాడుకోటం విచిత్రమా, లోకతీతమా? ఇంతకూ తన దౌర్భాగ్యం" అని ఆవేదన పడుతుండ లక్ష్మి అప్పుడప్పుడు. ప్రపంచజీవితానికి అలవాటుపడ్డ సాధారణ వ్యక్తులజాతికి చెందినంత కాలమూ ఆమె కించపడవలసిందే! వ్యక్తినే అసహ్యించుకోవేప్పుడు అత నేపనిచేసినా అనిష్టమే. చేస్తే తప్పు పైగా చేయకున్నా తప్పే లక్ష్మీదేవి స్థితికూడా అంతే. వాళ్లు తిట్టినతిట్టకు ఊరుకుండా, ఎన్నితిట్టినా సిగ్గంటేగాలంటారు. ప్రత్యుత్తరం చెప్పిందా, పెద్దవాళ్ళంటే భక్తి లేదు; భయమూలేదు. ఇంతకూ దీన్ని అనపని లేదు. ఈలా తెగిన గాలిపటం చేసి విడిచిన మొగుణ్ణి అనాలి అనే వారు. ఇంటిపని చేయకుంటే ఎంత చదువుకున్నదైనేమటుకు మొగుడితో కాపురం చేయదా? కోడంటేం చేయకుండా ఆడదానికి తప్పుతుందా? ఏం రాణివాసమమ్మా!' అనేవాళ్లు. ఏదైనా పనిచేసిందా, చేతకాదని ఊరకోదు; అన్నిట్లో వేలుపెట్టి అలా చెడగొట్టడందేనికి? అనేవాళ్లు. ఈలా చెప్పితే ఎన్నో......కాని మరో చిన్నవిషయం చెప్పితే చాలు. మొగుడి పడక, తనపడక ప్రత్యేకంగావస్తే, 'వేరే పండబెట్టి ఏమేమి నూరిపోసిందో ఆ వెర్రి వెంగళాయికి' అనేవారు; వేరే వెయ్యకుండా అందరి ప్రక్కన వేస్తే 'ఇది మొగుడితో కాపురంచేస్తుందా?' అంటారు! శ్రీ చిలకమర్తివారి గణపతి నెరిగినవారు మా లక్ష్మీదేవిని సులభంగా తెలుసుకోవచ్చు.

లక్ష్మీదేవి నీలా దెప్పిపొడుపుల్తో నానా బాధలు పెట్టూంటే రామశాస్త్రి పట్టించుకొనే వాడుకాదు. ఆయనమనస్సు ఏలాంటిదోకాని యీ విషయం తల కెక్కిందోలేదో? ఊరిలో అందరికీ తెలిసింతర్వాత కూడా తనకు ఏలా తెలీకపోతుంది? తెలిసీ పట్టించుకోలేదా? దైవానికే ఎఱుక. అదే నిజమైతే ఇక చెప్ప వలసింది లేదు. ఈలాంటి సుపుత్రు లుంటారనే, కేరులేని అమాయికల నానా హింసలు పెట్టారనే విడాకుల చట్టం కావాలంటం. కాని విడాకుల చట్టం కొన్నిచోట్ల పత్ఫలాన్నిచ్చినా, మొత్తం మీద మంచికంటే చెడుగే ఎక్కువ. వృథాగా నాలు పట్టంపులకు గొడవలాడకి ల వేస్తారు. లక్ష్మీదేవి కూడా విడాకు లిస్తే.........?

2

కక్కు వచ్చినా, కల్యాణ మొచ్చినా ఆగదంటారు; కడుపు వచ్చినా అంతే అక్కపోకట మాలా ఉంచి దాగదుకూడా! లక్ష్మీదేవి ఎట్లా గర్భం దాల్చింది! ఒకటి...రెండు...మూడు... తొమ్మిదినెలలు నిండాయి. లక్ష్మీదేవితల్లి సీతాబాయి, వచ్చింది...మగశిశువు జన్మించి యీ పృథ్వీభారం కొంత పంచుకొన్నాడు!

మనదేశంలో జన్మించటం అధికమే. అంటే నూటికి 85 మంది సంవత్సరానికి పుట్టారు. కాని వీళ్ళంతా బ్రతికేపనైతే బర్త్ కంట్రోలు తప్పదు ఇంతిమటుకూ చావులు కూడా అధికమే. ఈ చావటాలుకూడ పుట్టిన పురిటిపిల్లలకే ఎక్కువ. అంచేతనే మనదేశస్థుని సగటుజీవితం 23 సం.లు!

రెండునెలలు నిండీనిండక పూర్వమే వాడికి గుణం పుట్టింది. పుట్టినవాటినుంచీ అదోమాదిరిగా ఉన్నాడు దానికితోడు ఇది ఇంకొకటి. 'మందో మాకో పోయించండి' అని సీతాబాయమ్మగారన్నారు. 'మంగలూ మాకులూ ఎందుకూ? అదో దండుగ వాడు బ్రతికివిడిస్తేగదా' అన్నారు శేషమ్మగారు--రామశాస్త్రితల్లి. 'మందిప్పియ్యమంటే ఏమిటీ అవంశం మాటలు?' అని కొంచెం వాయిచేసుక మాటాడింది సీతాబాయమ్మ. దానిమీదట వియ్యపురాలు బ్రతికితే బ్రతుకుతాడు, చస్తే చస్తాడు. మేం ఇప్పించేది లేదండి...ఆనాడు వాళ్ళయింట్లో ఘర్షణ భయంకరంగా జరిగింది. సీతాబాయిని నానా మాటలు అడిగారు. గతిలేక మా యింటిలోనే పురుడుపోయిస్తామని వచ్చావు అన్నారు. ముందు వాళ్లేవడని తీరాయిప్పుడు సొద్దువేయటం ఏమి? మేం బీదవాళ్ళం కావచ్చుకాని మాట ఓర్చుకోలేం. కూటికి పేదైతే గౌరవానికూడానా? ఆ సీతాబాయమ్మ తీసిపోకుండా జగడమాడింది...కావాలంటే తనూ తనకూతురూ వెళ్ళవచ్చునట! అంత పని జరిగేదే, కాని ఆ నలుసు అడ్డువచ్చాడు!

అసలు విశేష మేమిటంటే, ఇంతగోల జరుగుతున్నా రామశాస్త్రి మాటాడలేదు. తన్నకాదులే అన్నట్టు తిరుగుతున్నాడు. తన కేమీ సంబంధం లేనట్టే నటిస్తున్నాడు. తల్లితండ్రుల వైపుగాని, అత్తగారివైపుగాని పట్లెత్తి మాటడలేదు. మందు ఇప్పిస్తామనిగాని, వద్దనిగాని అనలేదా మానవుడు! చివరకు ఎట్లా ఉంది అనికూడా విచారించలేదు.

ఆ యింట్లో అందరికీ ఆనాడు ఏకాదశి. పచ్చినోట నీళ్ళు పోసుకోలేదు. 'ఏం గ్రహచారమని నిండు ఇంట్లో ఉపోష్యముంటం? ఆ శని తగులక వదుల్తుందా!' అంది సీతాబాయమ్మ. అన్నట్లే ఆ రాత్రికి ఆ పిల్లవాడు కళ్ళు మూసుకొన్నాడు! రెండుమూడు రోజులు గడిచాయి. పైకి శాంతంగా ఉన్నట్లుండేకాని లోపల అగ్నిపర్వతం. ఎప్పుడు పెకుబుకుతుందో లావా? సీతాబాయమ్మ లక్ష్మీదేవితో 'అమ్మా మనం ఇంటికి వెళ్దాం కద పదిరోజు లుండి వస్తువుగాని' అంది. 'వా ళ్లేమన్నా అనుకోరా ఇప్పుడే వెళ్లితే అసలు పంపుతారా?' 'మనమ్మాయికూ అనుకోమా యేమిటి? ......పంపటం పంపకపోవటం వాళ్ల యిష్టమా?'

'నీవు ఊరుకోవే అమ్మా. శాంతంగా చక్కబెట్టుకోవచ్చు. 10 రోజులు ఆగితే అన్నీ అణిగిపోతాయి.'

'ఏమిటే అణిగేది? నా పొగరు. నీ కెందుకూ, నీవు సిద్ధంగా ఉండు'.

ఆనాడు లక్ష్మీదేవి మగడిపక్క వేరేవేసింది. తల్లి చెప్పినమాట ప్రస్తావించింది భర్తకి. కక్కుకోలేక మనసేదు 'మీకంత యిష్టం లేకుంటే బలవంతమేమీ లేదు. మానకుంటాలెండి' అంది. వంచిన తల పైకెత్తి లక్ష్మీదేవిముఖంలోకి ఒక్కసారి చూచి మళ్లీ మౌనముద్రాంకితుడైనాడు. 'ఇంతకూ ఎవర్ని అన నక్కరలేదు. నా తలరాత యీలా ఉంది. అసలు వాడికా జబ్బెందుకు చేయాలి? జబ్బే లేకుంటే ఇంత మనోభేదాలు రాకుండాపోయేవి. అన్నీ నామూలానే వచ్చాయి' అని కంట తడిపెట్టుకుంది. 'ఏడవకు లక్ష్మీ ఏడవకు' అన్నాడు. రామశాస్త్రి అంతే మళ్లీ నోటికి బంద్.

మళ్లీ ప్రస్తావించింది ప్రయాణపు సంగతి. 'పరేవర్కు' అన్నాడు. బ్రహ్మ సృష్టించినందుకు పునీతుడైనాడు!

ముందునాడే లక్ష్మీదేవి మెళ్లోవన్నీ తీసి కొంది అత్తగారు. లక్ష్మీదేవి మగడిపెట్టె సర్దింది. తనూ, తన కూతురూ కలిసి తీయించుకొన్న ఫొటో ఒకటి, తనూ తన భర్తా కలిసి తీయించుకొన్న దొకటీ భర్తపెట్టెలో ఉంచింది. భర్త ఫొటో ఒకటి తనతో ఉంచుకుంది. పెద్దపెద్ద చీరలు, వెండి సామానూ అన్నీ వేళే పెట్టెలో పెట్టి అక్కడే ఉంచింది. వెళ్లేప్పుడు పేరుపేరున వరుసవరుసలతో అందరితో చెప్పింది లక్ష్మీదేవి. ఎవ్వరూ ఏమీ అనలేదు. అత్తగారుమటుకు 'ఒళ్ళు జాగ్రత్తమ్మా...... త్వరగామటుకు రా' అంది. రామశాస్త్రి శూన్య దృక్కులతో భార్యవైపే చూస్తునుంచున్నాడు!

3

నీకోసమూ, నాకోసమూ కాలమాగదు. చైత్రం తరువాత వైశాఖం, వైశాఖం తర్వాత జ్యేష్ఠం రానేవస్తాయి. అందుకే అయ్య వచ్చిందాకా అమావాస్య ఆగదన్నారు. మైసూరు నుంచి జాబు రాకుంటే కాలం పురోగమించకుండా మానుందా?......చివరకి రామశాస్త్రి మైసూరికి వ్రాశాడు 'తనకు తీరిక లేదనీ, లక్ష్మీదేవిని వచ్చి దించిపోవలసిననీ? అసలు తీసికొని వెళ్లి ఆరునెల్లయినా జాబు వ్రాయలేదు సరిగదా దీనికి జవాబూలేదు! మళ్లీ ఓ పదిహేనురోజుల కింకొకటి...ఊహూ...మళ్లీ వ్రాశాడు. హరి, శివా! ప్రత్యుత్తరమే లేదు.

రామశాస్త్రినాన్న, శివయ్యపంతులు బయలుదేఱిపోయాడు మైసూరికి. ప్రయాణపు బడలిక తీర్చుకొని రెండురోజులతర్వాత తాను వచ్చిన పనిని ప్రస్తావించాడు. జవాబే వ్రాయలేదేమని ప్రశ్నించాడు. 'ఆ, వ్రాయలేదు!' అని తప్పుకున్నారు. 'అమ్మాయిని పంపండి, పిలుచుక వెళ్తాను' అన్నాడు పంతులు. 'అమ్మాయి నేలా తీసికెళ్తారు?...ఆమె మందు తీసుకుంటోంది'

'ఏం?...ఎందుకు మందు?'

'బలహీనంగా ఉందని' అని ప్రత్యుత్తరం వచ్చింది.

'పోనీ,అక్కడే పుచ్చుకోవచ్చు ఆ మందులూ మాకులూ'

'ఎందుకులెండి, ఆరోగ్యం వచ్చింతర్వాతే వస్తుంది' అన్నారు.

వచ్చినదారినే శివయ్యపంతులు చెవులు రుద్దుకుంటూ ఇల్లుచేరాడు. ఓ పదిరోజుల

(20 వ పేజీ చూడుడు)

తాజ్ మహల్ బీడీలు

వెనుకటి పేరు ప్రఖ్యాతులు కలిగినవి

No 1, Strong Jadi Beedi

REGISTERED TRADE MARK

தாஜ் மஹால் மார்க்கு பீடி

తాజ్ మహాల్ మార్క్ బీడి

Syed Kader, Pensioned Havildar, Beedi Merchant
Pension Line, Washermenpet, Madras.

ఇంకను సాటిలేనివిగాను శ్రేష్ఠమైనవిగాను వున్నవి. వనికిమాలిన నకలు బీడీలకు మోసపోవద్దు. వివరములకు: మాన్యుఫాక్చరర్లు:

మెసర్సు సయ్యద్ ఖాదర్,

వాషర్ మన్ పేట, : మద్రాసు 21

బాలానందం

(15వ పేజీ తరువాయి)

కన్నా తొందరగా తిరిగితే ఏం లాభం ఉంటుంది? ఏం లాభం ఉండదు—రాత్రిళ్ళు పగళ్ళూ ఎల్లా మారి పోతాయో కాస్త ఆలోచించాము—ఎందుకూ, భూమి తన అక్షంచుట్టూ తానొకసారి తిరిగేందుకు ఇరవై నాలుగుగంటలు పడుతుంది—

"శిక్ష లంటుం దేమిటి? తల కొట్టేయ్ ముందు" అంది జమీందారిణి.

వంటలక్క అంతపనీ చేస్తుందేమో నని పాప ముందు బెదురుగా చూసింది. కాని వంటలక్క మళ్ళీ పులుసు కలియ పెడుతూ తన పనిలో తాను మునిగి పోయి, విననట్టే ఉంది. పాపకు 'ఉత్తుత్తదే'—అని ధైర్యం వచ్చి మళ్ళీ మాటలు సాగిస్తూంది.

"ఇరవైనాలుగు గంటలే అనుకొంటాను—ఇరవై నాలుగా— లేక ఓ వేళ పన్నెండా—నా ఊహ—"

"వెధవ అంకెలు—అంకెలు చెప్పి విసిగించకు నాకు తలనొప్పి—అంటూ జమీందారిణి పిల్లను జోలపాడటం మొదలు పెట్టింది.

"ఉళుదుళుదుళు హాయీ
అబ్బి వీపూ పగలవేయీ
తుమ్మితే ముక్కూడదీయీ
ఉళుదుళుదుళు హాయీ
ఏడ్చుకే పుట్టాడు వేదుపుల వెధవ
కావాల్నె విసిగించ'కయ్యి'మంటాడు
ఉళుదుళుదుళు హాయీ
అబ్బాయి వీపు పగలవేయీ—

అంటూ జోలపాడింది. ప్రతిచరణం చివరా, పసిపిల్లా, వంటలక్కా కూడా, "ఈ, ఈ!" అని గట్టిగా అనుపల్లవి అందుకొనేవాళ్ళు. ప్రతిచరణం అయి పోగానే, పిల్లడిని గట్టిగా కుదుపుతూ, ఒక ఎగురు ఎగ రేసేది—పిల్ల ఏడుపులో, చరణాలమాటలుకూడా పాపకు సరిగ్గా వినబడేవి కావు—

"తుమ్మినప్డూ ముక్కుతుంచేసి వేస్తే
కోరు కలవాటౌతు కోలుకొంటాడు
ఏడ్చినప్డూ వెధవ వీపు పగలేస్తే
ఏడ్పుగొట్టూ వెధవ విరగడౌతాడూ
ఉళుదుళుదుళూ ఆయీ
యీ! యీ! యీ!"

జమీందారిణి పాట చటుక్కున ఆపి,పసిపిల్లను హఠాత్తుగా పాపమీదకు విసరేస్తూ "కాసేపు నువ్వాడించు పిల్లడిని" అంటూ హడావిడిగా గదిబైటికి నడిచింది. వంటలక్క ఒక అట్లపెనం జమీందారిణి మీదకు విసిరేసిందిగాని' తలుపుదగ్గిర కాస్తలో తప్పించుకొని జమీందారిణి బైటికి పోయింది.

పాప కంగారుగా చేతులు చాచి అందుకొంటూ పిల్లడిని పట్టుకో బోయింది.

—

దాంపత్యం

(11-వ పేజీ తరువాయి)

తర్వాత త్వరలో పంపవలసిందనీ, ఇక్కడ కూడా కావాలి అంటే మంచి వైద్యు లున్నారనీ వ్రాశాడు. ఇంకా నెమ్మదించలేదనీ, తగ్గిం తర్వాత ఆలానే పంపుతామనీ ప్రత్యుత్తర మొచ్చింది.

కాలం మటుకు అక్కంటా గడిచిపోతూంది; కాని లక్ష్మీదేవి కారోగ్యం చక్కబడలేదు; అదేంజబ్బో, అదేం వైద్యమో!

ఊళ్లో అంతా పుకారు బయలుదేరింది. 'మరే ఇంకేం వస్తుంది అంతగా ఏడిపిస్తే ఎవరుంటారు? ఎంత కోడంటికమైతే మటుకు ఒక హద్దుండాలి! ఓర్చుకున్నన్నాళ్లు ఓర్చుకొని, శేషమ్మగారి తిక్క తిమ్మిరీ కుదిరేటట్టు వాతపెట్టింది!' అని అనుకొంటున్నారు—ఊరబావుల దగ్గిరా, మంచినీళ్ల చెరువుగట్టునా, ఊళ్లోని అమ్మలక్కలు. అన్నగా ఆ రెండుమాటలు శేషమ్మ చెవుల్లోకి దూరాయి. రౌద్రాకారంతో అపర కాళీ కావతార మెత్తినట్లు ఇల్లంతా ఎత్తిపోయే టట్లు ఆనాడు మొగుణ్ణి, కొడుకునూ, చీవాట్లు వేసింది. 'అంత చేతకానివాడివి, పెళ్లాన్ని అదుపులో పెట్టుకోలేని వాడివి, పెళ్లెందుకు చేసికొన్నావురా, అడంగివాడా' అంది రామశాస్త్రిని. 'జుట్టుపట్టి లాక్కురాక, రింగు రింగున అంతదూరం పోయి చేతులు పిసుక్కుంటూ వచ్చాడు పెద్దమనిషి! సింగన్న అద్దంకి పోనూ పోయి నాడు, రానూ వచ్చాడట!' అని మొగణ్ణి మందలించింది. 'పాడ్యేది పోతూ ఏ పాప మెఱుగని తనమీద ఎందుకూ నింద మోపటం? కోడలిలా ఒక్క దినమైనా చూచిందా' అంటూ తన్ను నిందించికొంటూ కంట తడిపెట్టుకుంది. ఎన్నెన్నో......ఏమే మిటో......?

ఎలాగైనా పెళ్లాన్ని పిల్చుకు రమ్మని తతిమింది రామశాస్త్రిని నెత్తిని చెరగు వేసికొని 'పోలో' అని పోయినాడు మైసూరుకు......

అల్లుడు వచ్చాడని ఆదరించి గౌరవించారు. కుశల ప్రశ్నల్తో అభ్యంగనాలతో, పిండివంటలతో అల్లం పెట్టారు. మూడురోజులు ముచ్చటదీఱ అత్తింట ఆనందసౌఖ్యాలు అనుభవించిన తర్వాత పెళ్లాన్ని పంపమన్నాడు అల్లుడు. 'ఏం, అప్పుడే వెళ్లాలా? ఒక పదిరోజులైనా మా యింట్లో ఉండగూడదా?' అంది అత్తగారు ఉండేందు కేం గాని, ఇంటిదగ్గఱ పను లున్నాయనీ, తల్లికి తోడుగా ప్రస్తుతి మెవరూ లేరనీ, అంచేత పంపాలనీ చెప్పాడు అల్లుడు రామశాస్త్రి. 'మరో పదిరోజులైనా మీ పెళ్లాం సుఖంగా ఉంటం మీ కిష్టం లేదా?' అంది సీతాబాయమ్మ హాస్యధోరణిలో పరిహాసం చేస్తూ 'లక్ష్మి నెందు కనుకున్నావ్ మా బావ కిచ్చింది? వాళ్లింట్లో పనిచేసేందుకు కాదా యేమిటి?' అంది వదిన వ్యంగ్యంగా.

'ప్రతివాడు కష్టపడాలి ... కష్టపడంది జీవనమే లేదు అది ప్రకృతిధర్మం' తన్ను తాను తమాయించుకొంటూ వేదాంతం ఒప్పు చెప్పాడు.

'అధర్మం మా లక్ష్మికేనా, మీయింట్లో అందఱికీ నా?' కొంచెం కోపంఛాడ ఆ ప్రశ్నతో సూచితమైంది. వెంటనే మామగారు అందుకుంటూ 'ఆమాత్రం కోడంటికం చేయించు కోకుంటే ఎట్లా, కోడలంటే దానిస అనే కదా అర్థం?' అన్నాడు.

మొత్తంమీద ఆ నాటి ప్రసంగ మేమంత ప్రసన్నంగా లేదు. అలుడనే గౌరవాన్ని కూడా విస్మరించిన ట్లున్నారు. రామశాస్త్రికి తలకాయ బరువెక్కింది. మెదడ్లో తుఫాను రేగింది. మాటాట్టమే క్రొత్తగా తోచింది. 'ఇంతకూ మీయిష్టమేమిటి?' అన్నాడు విసుగుతో.

'అక్కా బావా వేరేగా ఉంటారు లేవే అమ్మా' అంది లక్ష్మీదేవి చెల్లెలు.

'బాబోయ్ వేరేనా? ఆ మాటంటే మా అత్తయ్య పీకి పాకొన పెట్టుంది!... మా బావ వేదకాలంనాటి కొడుకు!' అంది రామశాస్త్రి పెళ్లాం అక్కగారు. హాస్యాని కాలా అనిన మాటలే అత్తమామలు ధృవపరిచారు. తాను వేఱే కాపురం పెట్టకుంటే కూతుర్ని పంపేది లే దన్నట్లే తేల్చారు!

౪

మైసూరికి పోయిన రామశాస్త్రి తిరిగి వచ్చాడు. తల్లీ దండ్రీ రోజుల పర్యంతం దీర్ఘంగా ఆలోచించారు. కాని సమస్య పరిష్కరింప బడలేదు. చివరికి రామశాస్త్రికి పునర్వివాహం చేస్తామని నిశ్చయించారు! ఆ విషయమై, 'పంపదలచితే ఓ పత్తుం రోజుల్లో కోడల్ని పంపాలనీ, లేకుంటే మళ్లీ పెళ్లి చేసేది ఖాయమనీ' మైసూరు వ్రాశారు. కాని మైసూరునుంచి జాబూ లేదు; జవాబూ లేదు. రామశాస్త్రికి మళ్లీ పెళ్లిమీద మనసు పోవటంలేదు. ఏలా పోతుంది? ఎంత అవివేకంగా, చాకలివాడికి తెలివిని చలువకు వేసి ప్రవర్తించినా పెళ్లాము పెళ్లామే! అనుభవము అనుభవమే, దాంపత్యం, దాంపత్యమే! మాట పట్టింపుల వల్ల, అభిప్రాయభేదాలవల్ల ప్రస్తుతానికి తాత్కాలికంగా ఓరెండు వసంతాల పాటు ఎడబాటు సంభవిస్తే సంభవించవచ్చు. కాని ఇంతకాలమూ ఏకంగా జీవించిన భార్యను విడచి తిరిగి ఇంకొకర్తతో తనేలా కులకటం?...... ఒక వేళ ......తను చేసికొన్నాటే లక్ష్మీకూడా మళ్లీ పెళ్లిచేసికుంటుందేమో! ఛా! ఎంత చిన్నతనం! ఫలాని రామశాస్త్రి పెళ్లాం మొగుడు బ్రతికుండగానే రెండో పెళ్లి చేసుకుందంటే! వదలిపెట్టినందుకే తనకు తలగొట్టిన ట్లుంది. ఇంక ఆ కొఱవ కూడానా, భగవానుడా!

అయితే రామశాస్త్రి అమ్మా నాయనచేతి ఆటబొమ్మ అతను ఒక్కడేనా యేం? ఈ విశాలప్రపంచంలో సద్బుద్ధి కల్గి వినయ సంపదలు కల్గి మంచివాడు అనిపించుకో గోరే వాళ్లంతా పెద్దవాళ్ల చేతి కీలుబొమ్మలే. వాళ్లకి వ్యక్తిత్వ ముండకూడదు; వాళ్లు పెద్దల భావాల కనుగుణంగా నడిచే యంత్రాలు కావాలి! లేకుంటే లోకం దృష్టిలో చెడ్డవాళ్లు.

రామశాస్త్రి మంచివా డనిపించుకున్నాడు. ఆ గౌరవాన్ని ఎలా వదులుకోగలడు? పైగా పితృాజ్ఞ దాటటమంటే సామాన్యమా? భయానకం!...... పెళ్లి నిశ్చయమైంది. ఇదుగో రేపు శ్రావణ శు. 10 లక్ష్మీవారం నాడే సుముహూర్తం. అన్నీ సిద్ధమౌతున్నాయ్, పెళ్లి కావటమే ఆలస్యం!

బాజాబజంత్రీలు 'జై' మని మ్రోగుతున్నాయ్, పచ్చని మామిడాకు తోరణాలు కళ్లపండుగ చేస్తున్నాయ్. సర్వాలంకారాల్తో పడుచు ముత్తైదులు కందు 'జిల్ జిల్' మనేటట్లు సింగారించుక తిరుగుతున్నారు. పురోహితుడు వసిష్ఠ స్థానంలో పెద్ద పీఠం మీద కూర్చొని వేదమంత్రాలు పఠిస్తున్నాడు. వరుడు అగ్ని కార్యాదికృత్యాలు నెఱవేర్చుకున్నాడు. వధువును తీసుకురమ్మని వసిష్ఠుల వారి ఆజ్ఞ అయింది. గంపలో పెట్టుకొని వధువును తెస్తారు! అందఱూ ఆ వేపే చూస్తున్నారు. ఇంతలో 'లక్ష్మీదేవి నాన్న సుబ్బరావు' వచ్చాడు' అంటూ కోలాహలం బయలుదేఱింది! మిన్ను విఱిగి మీద పడింది. అంతే ఇంక పెండ్లికి 'ఫుల్ స్టాప్!'

ఇప్పుడు లక్ష్మీదేవికి మఱి యిద్దరు ఆడపిల్లలు, ఇద్దఱు మగపిల్లలు. లక్ష్మీదేవంటే రామశాస్త్రికి తగని ప్రేమ. ఆమె మాటంటే వేదవాక్యం!

విస్సన్న చెప్పినది వేదం! లక్ష్మీదేవికూడా భర్తంటే భక్తి. గౌరవమూ. అందఱూ వాళ్లది అనుకూలదాంపత్యమని చెప్పుకొని ఆనందిస్తారు. పాపం, వాళ్లకి లక్ష్మీదేవి రెండేళ్లపైగా అత్తింటి కెళ్లలేదనిగాని, రామశాస్త్రితో కాపురము చేయటానికి నిరాకరించిందనిగాని తెలీదేమో! తెలిసినా ఆమెది తప్పుగాదని ఒప్పుకో గల్గిన విశాలహృదయులేమో!

పాన్సేరిలో ఆంధ్రులు

(౮-వ పేజీ తరువాయి)

మున్నగు మాటల నుపయోగింతురు. ఈమాటలు ఈ తర జిల్లాల తెలుగువారికి అసహ్యకరములుగా తోచునేమో! కాని యివి మన ప్రాచీన తెనుగుభాషలోని మాటలు. కనుక వీరిలో ప్రాచీనాంధ్రత్వం యింకను వున్నది. కనుక భాషను బట్టి కూడ వీరు తెలుగువారే. ఈనాడు 'మేమే ఆంధ్రుల మని' సంతసించి గర్వించుచుండెడి వారిలోనే భాషాదోషము లున్నప్పుడు యిక వీరిలో నుండుట ఆశ్చర్యము కాదు. వీరిది అపభ్రంశపు భాషయని పరిహసించుటకంటె యీ ప్రాంతమునందు విద్యాప్రచారము చేయుట శ్రేయస్కరము.

పాన్సేరి తాలూకా కంతటికి ఒకే ఒక హైస్కూలు కలదు. ఇకమీదట సత్యవేడు, ఆరణి మున్నగు గ్రామము లందున్నత పాఠశాలలు స్థాపించుటకు చెంగల్పట్టుజిల్లా బోర్డు వారు ప్రయత్నించుచున్నారు. వారికి ధన్యవాదములు. మొత్తముమీద యీ తాలూకాలో విద్యాసౌకర్యములు తక్కువ. ఇక్కడ తెలుగునకు ప్రోత్సాహము లేని కారణము వల్లనో లేక మరి యే యితర కారణము వల్లనో కాని కొంతమంది తెనుగువారు తెలుగును విడిచి తమిళము నభ్యసించుచున్నారు. తెలుగును మరచిపోవుచున్నారు. ఇది మన గ్రహచారము. మన దురదృష్టము. ఇంకొక విచిత్రము కూడ కలదు. తమిళులకు గృహనామము లుండవు. తండ్రిపేరునో లేక వారు పుట్టిన గ్రామము పేరునో తమ నామధేయముల ముందర జేర్చుకుందురు. ఈ ఆచారమునే మన తెలుగువారిలో కొందరుగూడ మవలంబించుచున్నారు. ఇది విచారింపదగిన సంగతి.

ఇంక రెండు మూడు మాటలతో యీ వ్యాసమును ముగించెదను. వేష భాషల పురస్కరించుకొని చెంగల్పట్టుజిల్లా ఆంధ్రులను హేళన చేయుట మనము మానుకోవాలి. విశాల హృదయముతో వారి అభ్యుదయముకొరకు పాటుపడవలసిన బాధ్యత మనపైన వున్నది. మన నాయకులు యీ ప్రాంతమునందు పర్యటన చేసి వీరిని గూర్చి తెలిసికొనుటకు ప్రయత్నింప వలయును. చెంగల్పట్టు జిల్లాబోర్డువారు తెలుగు గ్రామములందు పాఠశాలలు స్థాపించి వీరి అభివృద్ధికి కృషి చేసెద రని ఆశించుచున్నాను ముఖ్యముగా, మనపెద్దలు, దక్షిణ భారతహిందీ ప్రచార సభవలె, ఒక సంస్థను స్థాపించి యీ ప్రాంతము నందు తెలుగు భాషా వ్యాప్తికై పాటుబడవలయును. ఇది చాలా ముఖ్యమయిన విషయము. ఇటువంటిసంస్థ యొకటి యేర్పడి భాషాసేవ చేసినచో, తప్పక యీ ప్రాంతము అభ్యుదయము చెందును.

భవిష్యద్వాణి

నీ విషయమై 1948 సం॥లో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీ సరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్టయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ నీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితీ మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుడుచేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా నీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,
(ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI,
(A. B. M.) KARTARPUR (E. P.)